



Truth of News

PRGI Reg No: APTEL/26/A4784

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 38 | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## చైనాలో 2027 బ్రిక్స్ సదస్సు : జిన్‌పింగ్




న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

వచ్చే సంవత్సరం జరిగే బ్రిక్స్ సదస్సుకు తాము ఆతిథ్యం ఇస్తామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తెలిపారు. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జరిగే సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నందుకు ఆయనను అభినందించారు. జిన్‌పింగ్ ప్రకటనను చైనా అధికార వార్తా సంస్థ సిన్హువా, భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం ధృవీకరించాయి. అయితే సదస్సును ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు తెలియలేదు.

## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు.

- మిగతా 2లో..



దేశం నుంచి ఆశించడమే కాదు..

## సేవ చేయండి

- జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్
- దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మల సీతారామన్
- యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి
- ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య
- తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి

2లో



విజయ్ రూపంలో వినాయకుడు..

## తమిళనాట రాజకీయ దుమారం

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# కాంగ్రెస్‌లో సంస్థాగత ప్రక్షాళనకు కసరత్తు

- ఏఐసీసీ కార్యదర్శులతో రాహుల్, వేణుగోపాల్ భేటీ
- రాష్ట్రాలపై పట్టు పెంచుకునే వ్యూహం
- పార్టీ బలోపేతంపై అధిష్టానం దృష్టి

న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రక్షాళనకు కసరత్తు ప్రారభమైంది. వరుస పరాజయాలు, రాష్ట్రాల్లో బలహీనపడుతున్న పార్టీ యంత్రాంగం, రానున్న ఎన్నికల నేపథ్యంలో అధిష్టానం సంస్థాగత వ్యవస్థను పునర్వ్యవస్థీకరించే పనిలో పడింది. అందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మంగళవారం నాడిక్కడ 10 జనపథ్ లో ఏఐసీసీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. రాష్ట్రాల వారీగా పార్టీ పరిస్థితి, సంస్థాగత నిర్మాణం, నాయకత్వ పనితీరు, క్షేత్రస్థాయిలో పార్టీకి ఎదురవుతున్న సమస్యలపై సమీక్షించినట్టు సమాచారం.




### మార్పుల వెనుక వ్యూహం

ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం చేపట్టిన వరుస నియామకాలు పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగానే కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలను నియమించడంతోపాటు, ఇప్పటికే సంస్థాగత బాధ్యతలు నిర్వహించిన నేతలకు మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల్లో ఉండేలా పార్టీ వ్యవస్థను రూపొందించాలన్న లక్ష్యంతో నాయకత్వం ముందుకు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సచిన్ పైలట్‌కు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా పంజాబ్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించగా, గతంలో ఆ బాధ్యతలు నిర్వహించిన భూపేష్ బఘేల్‌ను అసోం ఇన్‌చార్జిగా నియమించారు. రణదీప్ సింగ్ సుర్జేవాలాకు

- మిగతా 2లో..



## ఏపీలో స్థానిక ఎన్నికలకు వేగంగా అడుగులు..

- ఈనెల 22న ఓటర్ల జాబితా
- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం
- 41 పట్టణ స్థానిక సంస్థలకు ఓటర్ల జాబితాల రూపకల్పనకు ఆదేశాలు
- ఈ నెల 22న తుది ఓటర్ల జాబితాలను ప్రచురించనున్న ఎన్నికల సంఘం
- 2026 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎస్ఈసీ
- ఇటీవలే 59 మున్సిపాలిటీలకు కూడా ఇదే తరహా నోటిఫికేషన్ జారీ

అమరావతి- సూర్యవాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును వేగవంతం చేసింది. మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేసే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తాజాగా 41 పట్టణ స్థానిక సంస్థలకు ఫోటో ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ పరిధిలో రాష్ట్రంలోని 12 మున్సిపల్ కార్పొరేషన్లు,

- మిగతా 2లో..

# 2029 నాటికి అర్హులందరికీ సొంతిల్లు..

- గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2027 మార్చి నాటికి 5.52 లక్షల గృహాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశం
- ఉచిత ఇళ్ల స్థలాల కోసం పారదర్శక విధానం అమలు చేయాలని సూచన
- కేంద్ర సహకారంతో రాష్ట్రంలో పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక
- కుప్పం నియోజకవర్గంలో సంతృప్త స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్దేశం



అమరావతి- సూర్యవాస్తవం

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన గృహాన్ని అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని సాచురేషన్ విధానంలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. మంగళవారం

- మిగతా 2లో..



## తెలంగాణ అభివృద్ధిలో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత సహకారం అందించాలి

- విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దాం: సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి
- చారిత్రక కట్టడాల పునరుద్ధరణకు సహకరించాలని కోరిన సీఎం
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ఆహ్వానం
- ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ఆసక్తి చూపిన ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్

హైదరాబాద్ - సూర్యవాస్తవం

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్య, పర్యాటక, వైద్య రంగాల్లో ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

- మిగతా 2లో..

# దేశం నుంచి ఆశించడమే కాదు..
# సేవ చేయండి

- జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్
- దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్
- యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి
- ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య
- తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి

న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు” అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా ‘తిరుక్కురళ్’లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

## ఏపీలో స్థానిక ఎన్నికలకు
## వేగంగా అడుగులు..

(మొదటి పేజీ తరువాయి)

29 మున్సిపాలిటీలు మరియు నగర్ పంచాయతీలు ఉన్నాయి. ఈ సంస్థలన్నింటికీ ఓటర్ల జాబితాలను రూపొందించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఎస్ఈసీ ఆదేశించింది. అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన తాజా ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ఈ జాబితాలను తయారు చేయనున్నారు. 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా (ఙబ్ఖుశ్రీఅటఎఅఅస్త్ర ఙఖ్వ) ఎస్ఈసీ నిర్ణయించింది. ఈ తేదీ నాటికి ఓటు హక్కు పొందిన వారి పేర్లతో జాబితాలను సిద్ధం చేస్తారు. ఈ ప్రక్రియను పూర్తి చేసి, తుది ఓటర్ల జాబితాలను ఈ నెల 22న ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం తన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొంది. ఇటీవలే మరో 59 మున్సిపాలిటీలలో ఓటర్ల జాబితాల తయారీకి కూడా ఎస్ఈసీ ఇదే తరహాలో నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. తాజా నోటిఫికేషన్‌తో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మరింత వేగం పుంజుకుంది. వరుస నోటిఫికేషన్ల నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నగారా మోగనుందని స్పష్టమవుతోంది.

## విజయ్ రూపంలో వినాయకుడు..
## తమిళనాట
## రాజకీయ దుమారం

- చెన్నైలో సీఎం విజయ్ కాన్సెప్ట్ తో గణనాథుడి విగ్రహాలు
- తీవ్రంగా ఖండించిన తమిళనాడు బీజేపీ
- ఇది దైవాన్ని అవమానించడమేనని నైనార్ నాగేంద్రన్ విమర్శ
- విగ్రహాలు తొలగించాలని ఆదేశించినట్లు తెలిపిన టీవీకే వర్గాలు

చెన్నై- సూర్యవాస్తవం

తమిళనాడులో వినాయక చవితి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కొన్ని విగ్రహాలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ రూపాన్ని పోలిన గణపతి విగ్రహాలను చెన్నైలో ప్రతిష్ఠించడమే ఇందుకు కారణం. ఈ విగ్రహాలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై బీజేపీ బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తీవ్రంగా స్పందించారు. కోట్లాది మంది ఆరాధించే దైవ స్వరూపాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం గర్హనీయమని మండిపడ్డారు. మతపరమైన వేడుకలను టీవీకే తన ప్రచారానికి వినియోగించుకుంటోందని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి విజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించిన ఆయన, వెంటనే ఆ విగ్రహాలను తొలగించి, నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై టీవీకే వర్గాలు స్పందించాయి. ఇప్పటికే సంబంధిత వ్యక్తులకు సూచనలు జారీ చేసి, ఆ విగ్రహాలను తొలగించాలని ఆదేశించినట్లు వెల్లడించాయి. విజయ్ అభిమానులు గత ఎనిమిదేళ్లుగా ఇలాంటి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారని, ఇందులో కొత్తేమీ లేదని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# పరస్పర సున్నితత్వం పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు.

“పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం” అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.

భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

# కాంగ్రెస్‌లో సంస్థాగత ప్రక్షాళనకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ బాధ్యతలు అప్పగించారు. కర్నాటక అదనపు బాధ్యతలను ఆయన కొనసాగించనున్నారు. సుఖ్‌దేవ్ భగత్‌కు ఛత్తీస్‌గఢ్, సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర, పివి మోహన్‌కు ఆంధ్రప్రదేశ్ బాధ్యతలు అప్పగించారు.

**క్షేత్రస్థాయిలో పార్టీని కదిలించే ప్రయత్నం**

ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే ప్రచార రాజకీయాలను దాటి, గ్రామస్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్‌కు ప్రధాన సవాలు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో క్షేత్రస్థాయి పార్టీ కార్యకలాపాలు, రాష్ట్రాల వారీగా సంస్థాగత పరిస్థితి, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఏఐసీసీ కార్యదర్శి బివి శ్రీనివాస్‌ను కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్‌గా నియమించడం కూడా సంస్థాగత వ్యవస్థను చురుగ్గా మార్చే ప్రయత్నంలో భాగంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సంజయ్ దత్‌కు హర్యానా బాధ్యతలు అప్పగించారు.

**ఎన్నికలే లక్ష్యంగా పునర్వ్యవస్థీకరణ**

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాల్లో పార్టీకి రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా నిలిచే సామర్థ్యాన్ని పెంచుకోవడం కాంగ్రెస్ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. పార్టీ యంత్రాంగాన్ని క్రియాశీలం చేయడం, ప్రజా సమస్యలను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లడం, ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడం, పార్టీ శ్రేణులను ఉద్యమాల వైపు మళ్లించడం వంటి అంశాలపై అధిష్టానం దృష్టి సారించినట్లు సమాచారం.

ఇటీవల కొందరు ఏఐసీసీ కార్యదర్శులకు రాజ్యసభ అవకాశాలు కల్పించడం కూడా నాయకత్వం సంస్థాగతంగా పనిచేస్తున్న నేతలకు ప్రాధాన్యత ఇస్తున్న సంకేతంగా భావిస్తున్నారు. ప్రణవ్ ఝా, క్రిస్టోఫర్ తిలక్, మన్సూర్ అలీ ఖాన్ పేర్లు ఈ సందర్భంగా తెరపైకి వచ్చాయి.

**సామాజిక సమీకరణలపై దృష్టి**

తాజా నియామకాల్లో సామాజిక ప్రాతినిధ్యానికి కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులను కీలక రాష్ట్రాల బాధ్యతల్లోకి తీసుకురావడం ద్వారా ఆయా వర్గాల్లో పార్టీకి ఉన్న దూరాన్ని తగ్గించుకోవాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థాగత మార్పులు కేవలం పదవుల మార్పిడిగా కాకుండా పార్టీ సామాజిక పునాదిని విస్తరించే ప్రక్రియగా ఉండాలని నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.

**మరిన్ని మార్పులకు సంకేతాలు?**

తాజా సమావేశంతో కాంగ్రెస్‌లో సంస్థాగత పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రాల వారీగా పనితీరును సమీక్షించి, అవసరమైన చోట నాయకత్వ మార్పులు, కొత్త బాధ్యతలు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ చేపట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే నాయకత్వ మార్పులతో మాత్రమే పార్టీకి పూర్వ వైభవం వస్తుందా? లేక క్షేత్రస్థాయిలో నిరంతర రాజకీయ పోరాటం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, బలమైన సంస్థాగత నిర్మాణం అవసరమా? అన్నది కాంగ్రెస్ ముందున్న అసలు సవాలు. తాజా సమావేశాలు ఈ సవాలును అధిగమించేందుకు అధిష్టానం చేస్తున్న కసరత్తుకు సంకేతంగా కనిపిస్తున్నాయి.

## తెలంగాణ అభివృద్ధిలో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత
# సహకారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి, చారిత్రక వారసత్వ పరిరక్షణ, భవిష్యత్ నగర నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి, వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని, హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఎంతోకాలంగా అనుబంధం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవన పునరుద్ధరణతో పాటు హైదరాబాద్‌లోని కుతుబ్‌షాహీ సమాధుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల పరిరక్షణకు భవిష్యత్తులోనూ ఫౌండేషన్ సహకారం అందించాలని కోరారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రణాళికలను కూడా ముఖ్యమంత్రి ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు వివరించారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, నైట్ ఎకానమీ కార్యకలాపాలకు అనువుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని చారిత్రక వారసత్వ కట్టడంగా పరిరక్షించి, పునరుద్ధరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వివరించారు.

అలాగే డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్’కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సదస్సుకు వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ ఆసక్తి కనబరిచి, దాని ప్రాధాన్యత, అభివృద్ధి ప్రణాళికల గురించి ముఖ్యమంత్రిని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణను పెట్టుబడులు, సాంకేతికత, విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు సమాచారం. తెలంగాణలో వారసత్వ పరిరక్షణతో పాటు ఆధునిక అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ క్రమంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారం రాష్ట్ర అభివృద్ధికి మరింత ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# 2029 నాటికి అర్హులందరికీ సొంతిల్లు..



(మొదటి పేజీ తరువాయి)

తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు ఆ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్), పీఎం జన్ మన్ వంటి వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణ పనులను వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో 1.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. డిసెంబరు 2026 నాటికి 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పీఎంఏవై 1.0, 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద మొత్తం 18.72 లక్షల ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 13.20 లక్షలు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో 16.11 లక్షల ఇళ్లకు గాను 11.31 లక్షలు, ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గాను 1.88 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు.

**ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ**

ఇంటి స్థలం లేని అర్హులైన కుటుంబాలను కచ్చితంగా గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖలతో పాటు ఆర్టీజీఎస్ నుంచి డేటాను అనుసంధానం చేసి, డూప్లికేషన్ లేకుండా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక జాబితాలు ప్రచురించి, అభ్యంతరాలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కరించిన తర్వాతే తుది జాబితాలను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరాన్ని బట్టి 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని నిర్దేశించారు. కుప్పం నియోజకవర్గంలో సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలని ప్రత్యేకంగా ఆదేశించారు.

**పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక**

రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పారిశ్రామిక టౌన్‌షిప్‌లను నిర్మించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. శ్రీసిటీ సహా ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో ఈ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)తో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. 2027 డిసెంబరు నాటికి మరో 75 వేల కొత్త గృహాలు మంజూరయ్యేలా, 1.5 లక్షల ఇళ్లను పైప్‌లైన్‌లో ఉంచేలా చూడాలని, ఇందుకు అవసరమైన నిధుల కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# పాతూరు బాల గణేష్ మండపం వద్ద ఘనంగా అన్నదానం



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహానికి వెళ్లే మార్గంలోని పాతూరులో ఏర్పాటు చేసిన శ్రీ బాల గణేష్ మండపం వద్ద రెండవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పాడి వెంకటరమణ (జెకె ) – నాగ సుబ్బమ్మ,కీర్తిశేషులు శీలం ఓబయ్య – పుల్లమ్మ మనవడు పాడి గీతాన్స్ శివ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు.

# ఘనంగా ఎంపీపీ, సర్పంచ్‌లకు సన్మానం...



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం :** కడప జిల్లా వేరువాడ మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, సర్పంచ్ ఎంపీటీసీల సన్మాన కార్యక్రమం అంతంత ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలు పాటు పదవి కాబట్టి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ లో వారి వారి గ్రామ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన వారికి దృశ్యాలతో పూలమాలవేసి సన్మానించారు. అదేవిధంగా మండల సర్వసభ్య సమావేశం అనంతరం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





# ది ట్రెల్లిస్... థ్రిల్లర్...!

- ట్రెల్లిస్ స్కూల్ ఘటనలో అసలు కథ ఏంటి..?
- పసిపాప ఘటనపై బేరసారాల ఆరోపణలు.. తెర వెనుక ఎవరు?
- ఘటనను అడ్డుపెట్టుకుని డబ్బుల దందా.. మొదలైందా ?
- ట్రెల్లిస్ స్కూల్ వివాదం.. కొందరి సోషల్ మీడియా పాత్రపై సంచలన ఆరోపణలు
- కొందరికి కాసుల పంట..
- డబ్బుల వ్యవహారంపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్

**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలోని జీసస్‌నగర్‌లో ఉన్న ట్రెల్లిస్ పాఠశాలలో చిన్నారికి సంబంధించిన ఘటనపై వివాదం కొనసాగుతోంది. చిన్నారిపై జరిగినట్లు ఆరోపణలు ఎదురవుతున్న ఘటనను పాఠశాల యాజమాన్యం తొలుత తేలికగా తీసుకునే ప్రయత్నం చేసిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో కొందరు వ్యక్తులు,సోషల్ మీడియాకు చెందిన వారిగా చెప్పబడుతున్న వ్యక్తుల పాత్రపైనా పలు ఆరోపణలు వెలువడుతున్నాయి.

**అసలేం జరిగింది?**

కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం.. ఈ నెల 2వ తేదీన పాఠశాలలో చదువుతున్న చిన్నారి వాష్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో అక్కడ పనిచేస్తున్న వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. జరిగిన విషయాన్ని చిన్నారి తన తల్లికి చెప్పడంతో మరుసటి రోజు కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించినట్లు సమాచారం.

అయితే ఘటనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, విషయాన్ని బయటకు రానీయకుండా పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరో పిస్తున్నారు. ఈ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

**డబ్బుల వ్యవహారంపై ఆరోపణలు**

ఈ ఘటనను ఆసరాగా చేసుకుని కొందరు సోషల్ మీడియా ప్రతినిధులు పాఠశాల యాజమాన్యంతో చర్చలు జరిపారని, డబ్బుల విషయంలో బేరసారాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలను అధికారిక దర్యాప్తులోనే నిర్ధారించాల్సి ఉంది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన సమయంలో కొందరు వ్యక్తులు తమ ప్రయోజనాల కోసం వ్యవహరించారన్న ఆరోపణలు నిజమైతే అది అత్యంత తీవ్రమైన విషయం. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

**పోలీసులను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు**

ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత, ఈ నెల 9వ తేదీన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. దీంతో ఘటనపై పోలీసుల దర్యాప్తు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కేసు నమోదు, దర్యాప్తు పురోగతి, నిందితులపై తీసుకున్న చర్యలపై అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.

**ఇంటికి వెళ్లి వీడియో చేశారన్న ఆరోపణ**

బాధిత కుటుంబ సభ్యులు తమతో బేరసారాలు జరిపినట్లు చూపించేందుకు కొందరు వ్యక్తులు వారి ఇంటికి వెళ్లి రహస్యంగా వీడియో చిత్రీకరించేందుకు ప్రయత్నించారని మరో ఆరోపణ తెరపైకి వచ్చింది. అయితే ఈ ఆరోపణకు సంబంధించిన వాస్తవాలు కూడా పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

ఎవరైనా వ్యక్తిగత ఇంట్లోకి వెళ్లి రహస్యంగా చిత్రీకరణకు ప్రయత్నించారా? అలా జరిగితే దాని వెనుక ఉద్దేశం ఏమిటి? అనే అంశాలపై కూడా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

**జర్నలిస్టుల పాత్రపై ప్రశ్నలు**

అన్యాయానికి గురైన బాధితుల తరపున ప్రశ్నించాల్సిన మీడియా ప్రతినిధులే డబ్బుల వ్యవహారాల్లో పాల్గొన్నారన్న ఆరోపణలు నిజమైతే అది జర్నలిజం విశ్వసనీయతను దెబ్బతీసే అంశంగా మారుతుంది.ఈ వ్యవహారంలో ఎవరెవరు పాల్గొన్నారు? ఎవరైనా డబ్బులు స్వీకరించారా? పాఠశాల యాజమాన్యంతో ఏమైనా బేరసారాలు జరిగాయా? అనే అంశాలకు ఆధారాలు ఉంటే వాటిని పోలీసులకు అందించి చట్టపరమైన విచారణకు సహకరించాల్సిన అవసరం ఉంది.

**రాజకీయ జోక్యంపై కూడా ఆరోపణలు**

ఘటనను పరిష్కరించే పేరుతో ఓ స్థానిక రాజకీయ నాయకుడు కూడా మధ్య వర్తిత్వం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఆ నాయకుడి పేరు లేదా పాత్రను అధికారిక ఆధారాలు లేకుండా నిర్ధారించడం సరికాదు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ కూడా తీసుకోవాల్సి ఉంది.

**చిన్నారి గోప్యతకు ప్రాధాన్యత**

ఇలాంటి ఘటనల్లో బాధిత చిన్నారి గుర్తింపు, ఫొటోలు, వీడియోలు లేదా కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వివరాలు బహిర్గతం కాకుండా మీడియా అత్యంత జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. చిన్నారికి న్యాయం జరగడం, ఆమె భద్రతను కాపాడటం ప్రధాన లక్ష్యంగా ఉండాలి.

**నిజాలు దర్యాప్తులోనే వెలుగులోకి రావాలి**

ట్రెల్లిస్ స్కూల్ ఘటనకు సంబంధించి ప్రస్తుతం పలు ఆరోపణలు, ప్రత్యారోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఎవరి ఆరోపణలు నిజమో, ఎవరి పాత్ర ఏమిటో పోలీసుల దర్యాప్తు, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా తేలాల్సి ఉంది. చిన్నారిపై జరిగినట్లు ఆరోపణలు ఎదురవుతున్న ఘటనలో బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో మీడియా ప్రతినిధులపై వచ్చిన డబ్బుల ఆరోపణలు కూడా వాస్తవాల ఆధారంగా విచారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పాఠశాల యాజమాన్యం, మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకుల అధికారిక వివరణలు అందిన తర్వాత వాటిని కూడా ప్రచురించాల్సిన అవసరం ఉంది.

# గణనాథా... కరవును కడతేర్చు...!

- ఎండుతున్న తోటలు.. అన్నదాతల కన్నీళ్లు:
- విఘ్నేశ్వరుడికి 'అనంత' రైతుల వినతి
- గణనాథుని దయతో వరుణుడు కరుణించాలి:
- అన్నదాతలను ఆదుకోవాలని వినాయకుడికి విన్నపం
- జీవనాధారంగా హంద్రీనీవా, హెచ్చెల్సీ

**అనంతపురం – సూర్య వాస్తవం ప్రత్యేక కథనం :**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరవు రక్కసి మరోసారి కోరలు చాచింది. ఎల్నినో ప్రభావంతో వాన దేవుడు ముఖం చాటేయడంతో పచ్చని పైర్లు నెర్రలు బారిన నేలలో కరిగిపోతున్నాయి. విఘ్నాలు తొలగించే వినాయక చవితి వేళ.. పల్లెపల్లెనా వెలసిన మండపాల్లో అన్నదాతలు తమ ఆర్తిని ఆ బొజ్జ గణపయ్య ముందే ఏకరువు పెడుతున్నారు. "స్వామీ... పాలకుల కళ్లు తెరిపించు, మా కరవు కష్టాలు తీర్చు" అంటూ వేడుకుంటున్నారు.?ఆందోళనకర స్థాయిలో లోటు వర్షపాతం ఈ సీజన్‌లో వర్షాలు తీవ్రంగా నిరాశపరిచాయి. జూన్ 1 నుంచి ఇప్పటివరకు నమోదైన గణాంకాలు పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి:

**అనంతపురం జిల్లా: సుమారు 50% లోటు వర్షపాతం**

**శ్రీసత్యసాయి జిల్లా: ఏకంగా 65% లోటు వర్షపాతం**

వానలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. బోర్లు వట్టిపోవడంతో వేసిన విత్తనం మొలకెత్తక, మొలచిన పైరు ఎదిగే దారిలేక రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. రూ. లక్షలు పోసినా దక్కని తోటలు రాష్ట్రంలోనే 'హార్టికల్చర్ హబ్'గా గుర్తింపు పొందిన



ఉమ్మడి అనంతపురం జిల్లాలో పండ్ల తోటల రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.?చీనీ, దానిమ్మ, మామిడి, అరటి వంటి తోటలను బతికించుకునేందుకు రైతులు ట్యాంకర్ల నీటిపై ఆధారపడుతున్నారు.?ఒక్కో తోటను కాపాడుకోవడానికి ఇప్పటికే రూ. లక్షల్లో ఖర్చు చేసినా, ఎండల తీవ్రతకు చెట్లు నిలువునా ఎండిపోతున్నాయి.?పెట్టుబడులు మీదపడి, చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక రైతాంగం తీవ్ర ఆందోళనలో మునిగిపోయింది.

**జీవనాధారంగా హంద్రీనీవా, హెచ్చెల్సీ**

వర్షాభావ పరిస్థితుల్లో కృష్ణా, తుంగభద్ర జలాలను తెచ్చే హంద్రీనీవా సుజల స్రవంతి, తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) ప్రాజెక్టులే ప్రస్తుతం సీమకు సంజీవనిగా మారాయి.

**గణనాథుని దయతో వరుణుడు కరుణించాలి: అన్నదాతలను ఆదుకోవాలని వినాయకుడికి విన్నపం**

నవరాత్రుల వేళ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి, తీవ్ర వర్షాభావంతో అల్లాడుతున్న అన్నదాతలను ఆదుకోవాలని రైతాంగం, ప్రజలు వేడుకుంటున్నారు.?రైతన్నల ఎదురుచూపులు ?వర్షాభావం కారణంగా వేసిన పంటలు ఎండిపోయే దశకు చేరుకోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నార.? బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందక పెట్టుబడులు మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది.?ఈ క్లిష్ట పరిస్థితుల్లో విఘ్నాలను తొలగించే గణపతి కరుణించి, వరుణ దేవుని అనుగ్రహం కలిగేలా చూడాలని అన్నదాతలు పూజలు చేస్తున్నారు.?

భాద్రపద శుద్ధ చవితి పర్వదినం సందర్భంగా ఊరూరా కొలువుదీరిన లంబోదరుడు రైతుల కష్టాలను తీర్చి, సమృద్ధిగా వర్షాలు కురిపించి పంటలు పచ్చగా కళ కళలాడేలా చేయాలని ప్రజలు ప్రార్థిస్తున్నారు. ఇప్పటికైనా వాన దేవుడు కరుణించి రైతాంగానికి ఉపశమనం కలిగించాలని గణనాథుని పాదాల చెంత వేడుకుంటున్నారు.

లక్ష్మీజగదీశ్వర్, టౌన్ రిపోర్టర్, 'సూర్య వాస్తవం' దినపత్రిక

# స్థానిక సంస్థల ఎన్నికలపై సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం...!

- కే. రామకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసినఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ ఏ ఐ ఏస్ ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లగొండ జయకుమార్



**అనంతపురం - సూర్య వాస్తవం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ, దేవరగుడి జగదీష్ తదితర జాతీయ, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లగొండ జయకుమార్, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముసుగు మధు సమావేశంలో పాల్గొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడం, అనుసరించాల్సిన రాజకీయ విధానాలు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు. అలాగే ఎన్నికల నేపథ్యంలో ఇతర రాజకీయ పార్టీలతో పొత్తుల అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై ప్రజల పక్షాన పోరాటాలను కొనసాగిస్తూ, రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించినట్లు సమాచారం.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష



**గాండ్లపెంట-సూర్య వాస్తవం :** గాండ్లపెంట ఎస్ఐ సుమతి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, కదిరి మండలానికి చెందిన అదెప్ప అనే వ్యక్తి ఆటోలో మద్యం సేవించి వస్తుండగా గుర్తించి, వాహనాన్ని ఆపి తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలో సదరు వ్యక్తి మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో, గాండ్లపెంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అతనిని కదిరి న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరిగింది.విచారణ అనంతరం గౌరవ న్యాయస్థానం సదరు వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష విధించింది.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్యతగా వ్యవహరించాలని గాండ్లపెంట సబ్ ఇన్స్పెక్టర్ బి.సుమతి సూచించారు

# గుత్తిలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుని ఊరేగింపు

- వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నరహరి



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో శ్రీ ఆచార్య ప్రబో ధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో రవి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడు కలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.11వ రోజు కొనసాగు తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భా గంగా సోమవారం ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుడి ప్రతిమాను ప్ర త్యేకంగా అలంకరించిన్నారు.ఈ కా ర్యక్రమంకు ముఖ్య అతిథిగా వైయ స్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా న రహరి హాజరైనారు.ముందుగా గం టా నరహరికి రవి మరియు ప్రబోధా నంద సమితి వారు శాల్వ్ కప్పి ఆ హ్వానించినారు.శ్రీకృష్ణుడి ప్రతిమా ను పూజా చేసి పల్లకి గాంధీ చౌక్ వ రుకు మోసినాడు తరువాత రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కి ల్ మీదగా మెయిన్ బజారు నుండి కోటవీధుల్లో భక్తుల నడుమ ఘనం గా ఊరేగించారు.ఈ వేడుకల్లో శ్రీ కృ ష్ణుడి ప్రతిమాను దర్శించుకుని భక్తు లతో కలిసి ఊరేగింపు లో పాల్గొన్నా రు.ఊరేగింపులోమ్యాలగాళ్ళతో పా టు చిన్నారులు, మహిళలు,పెద్దలు ఉత్సాహంగా భక్తిగీతా లతో వీధుల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు శ్రీ కృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకల్లో భా గంగా శ్రీ ఆచార ప్రబోధానంద యోగీ శ్వరుల ఆశీస్సులతో కృష్ణపల్లకి ఊ రేగింపు కార్యక్రమంలో చుటూ ప్రక్క ల ప్రజలు ప్రబోధ సేవా సమితి స భ్యులు మరియు తదితరులు పాల్గొ నడం జరిగింది.

# ఎన్నికల పరిశీలకుడు ప్రతాపరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

**పామిడి- సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మిడుతూరు బ్లూ మూన్ హోటల్ నందు మంగళవారం ఎన్నికల పరిశీల కుడిగా నియ మితులైన ఏరాసు ప్రతాపరెడ్డిని, ఆర్.జితేంద్రగౌడ్ తోపాటు పామిడి టిడిపి సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రానున్న ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, మాజీ కౌన్సిలర్ వైయు రామాం జనేయులు, మాజీ పట్టణ కన్వీనర్ రామ కృష్ణ, గోమాతి శంకర్, సూరి యుగంధర్, గజిరాంపల్లి ఎంపిటిసి దివాకర్, గుత్తి అనం తపురం రామయ్య గుంటకల్ పామిడి టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలయాల్లో చోరీలకు చెక్... అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్...!

- దేవాలయాలే టార్గెట్.. 21 కిలోల వెండి స్వాధీనం!
- రూ.40 లక్షల సొత్తుతో అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా ఆటకు కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు చెక్ పెట్టారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు రూ.40 లక్షల విలువైన 21 కిలోల వెండి ఆభరణాలు, కరిగించిన వెండి ముద్దలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిలో అనంతపురానికి చెందిన కురపాటి సాయికుమార్ (27), కనుముక్కల చాంద్ బాషా (29), శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం కొడిగినెహళ్లికి చెందిన గుండప్పగారి సూదం (32) ఉన్నారు. మాస్కులు.. గ్లౌజులు.. కెమెరాలకు బ్లర్ తాళం వేసిన దేవాలయాలను ఎంచుకుని ఎవరూ లేని సమయంలో చోరీలకు పాల్పడటం ఈ ముఠా నేరశైలిగా పోలీసులు గుర్తించారు. ఆధారాలు దొరకకుండా ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించేవారు. సీసీ కెమెరాల దృశ్యాలు కనిపించకుండా లెన్స్‌పై స్ప్రే చేయడం, అవసరమైతే డీవీఆర్‌ను ఎత్తుకెళ్లడం చేసేవారని పోలీసులు తెలిపారు. దేవతా విగ్రహాలకు అలంకరించిన వెండి ఆభరణాలు, ప్రతిమలను అపహరించి వాటిని కరిగించి విక్రయించేవారని విచారణలో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు.

**9 దేవాలయ చోరీ కేసులు ఛేదింపు**

కంబదూరు పరిధిలోని రాంపురం మారెమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ధ్వంసం చేసి చోరీ చేసిన ఘటనపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని పలు దేవాలయాల్లో జరిగిన 9 చోరీ కేసులు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు, పామిడి, బుక్కరాయసముద్రం, రామగిరి నసనకోట ముత్యాలమ్మ ఆలయం, రొద్దం ప్రాంతాలతో పాటు కర్ణాటకలోని తుమకూరు జిల్లా కొరటగెరె, క్యాససంద్ర పరిధుల్లో జరిగిన చోరీలను ఛేదించినట్లు పోలీసులు వెల్లడించారు.

ఇద్దరిపై ఇప్పటికే పాత కేసులు సాయికుమార్, చాంద్ బాషాలపై సింగనమల పరిధిలో రెండు కేసులు, నార్పల, అనంతపురం రూరల్, గార్లదిన్నె, బుక్క రాయసముద్రం పరిధుల్లో ఒక్కో కేసు చొప్పున మొత్తం ఆరు పాత కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మూడో నిందితుడు సూదంపై కూడా గతంలో పలు కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

**పక్కా నిఘాతో చెక్‌పోస్టు వద్ద అరెస్ట్**

జిల్లా ఎస్పీ పి. జగదీష్,ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠ, కంబదూరు ఎస్సై లోకేష్, ఏఎస్సై గంగాధర్, కానిస్టేబుళ్లు ఖాజా, మహేష్, ప్రసాద్, మోహన్‌కృష్ణ, రామానాయుడు, హరీష్ ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. పక్కా సమాచారంతో కంబదూరు చెక్‌పోస్ట్ వద్ద ముగ్గురిని అరెస్ట్ చేశారు.

**భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీస్తే సహించం**

దేవాలయాల భద్రత, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ పి. జగదీష్ స్పష్టం చేశారు. ఎంతటి దొంగల ముఠాలైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని పేర్కొన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# స్థానిక సమరమా.. మేకపోతు గాంభీర్యమా...?

- నిధుల కోసం ఎన్నికలా.. వాయిదా కోసం వ్యూహమా అంటూ కె.వి. రమణ విమర్శ



**అనంతపురం - సూర్య వాస్తవం :** స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీలకు కురుక్షేత్ర సమరాన్ని తలపిస్తున్నాయని వైసీపీ రాయలసీమ జోనల్ అధికార ప్రతినిధి కె.వి. రమణ పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఆయన ప్రశ్నించారు.స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం నిధులు పొందడానికే ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం హడావుడి చేస్తోందని ఆయన ఆరోపించారు. అదే సమయంలో బీసీ రిజర్వేషన్లు, ఓటర్ల జాబితా వంటి అంశాలపై వివాదాలు ఏర్పడే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ అంశాలపై న్యాయపరమైన వివాదాలు తలెత్తితే ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ప్రత్యక్ష, పరోక్ష ఎన్నికల విధానంపై అధికార పార్టీ ఆలోచనల్లో స్పష్టత లేదని రమణ అన్నారు. మున్సిపాలిటీల్లో ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసి, ఫలితాలను బట్టి తదుపరి ఎన్నికలపై నిర్ణయం తీసుకునే వ్యూహం ఉండ వచ్చని ఆయన పేర్కొన్నారు.గత కొంతకాలంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు, విద్య, వైద్యం, మహిళల భద్రత, అవినీతి తదితర అంశాలను స్థానిక ఎన్నికల్లో ప్రజల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న అభిప్రాయమే స్థానిక ఎన్నికల్లో ప్రతిబింబిస్తుందని అన్నారు.కూటమి పార్టీల మధ్య సీట్ల విషయంలో పోటీ ఉన్నప్పటికీ, అంతర్గత విభేదాలు లేవని చెప్పడం రాజకీయంగా ఆసక్తికరంగా ఉందని రమణ వ్యాఖ్యానించారు. మరోవైపు వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, వారి కుటుంబాలకు పార్టీ రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తల్లో ఎన్నికలను ఎదుర్కొనే ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ఎవరికి భయపడేది లేదు. అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం.. విజయం సాధించి పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు అందిస్తాం" అని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారని రమణ తెలిపారు.స్థానిక ఎన్నికలు కేవలం గ్రామ, మండల, పట్టణాల పరిపాలనా ఎన్నికలు మాత్రమే కాదని, ప్రభుత్వ పనితీరుపై ప్రజల తీర్పుగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే స్థానిక సమరం రాజకీయ కురుక్షేత్రాన్ని తలపిస్తుందని కె.వి. రమణ వ్యాఖ్యానించారు.

# పామిడిలో ప్రవేట్ నేత్రాలయం ప్రారంభం



**పామిడి- సూర్య వాస్తవం :** పామిడి పటణంలోని బీసీసీ రోడ్ స్టేట్ బ్యాంక్ సమీపంలోని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీస్కంద కంటిఆసుపత్రిని ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా చేతుల మీదగా ఘనంగా ప్రారంభించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హరికృష్ణ,డాక్టర్ నిఖితకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించడమే లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీస్కంద కంటిపరీక్ష కేంద్రంలో స్వదేశీ విదేశీల అత్యాధునిక పరికరాలతో కంటి వైద్యం దూరం దగ్గర చూపుకు, కంటి నుంచి నీరుకారడం, మైగ్రేన్ తలనొప్పి, కంటి శుక్లాలను గుర్తించుట, కొయ్య కొండను గుర్తించుట, కంటిలోని నలుసులను తొలగించుట,గ్లకోమా స్క్రీనింగ్ పరీక్షలు స్క్రీనింగ్ పరీక్షలు చేయుట, కండ్ల కలక, కంటీ అలర్జీకి (దురదలు) చిన్నపిల్లలకు ప్రత్యేకంగా రెటీనా స్కోప్ తో పరీక్షలు చేయుట, మా ఆస్పత్రి యొక్క ప్రత్యేకతలుగా తెలుపుతూ ప్రతి నెల మొదటి వారంలో రెటీనా వైద్య నిపుణుల చేత (షుగర్ వ్యాధిగ్రస్తుల కోసం) పరీక్షలు నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి రాత్రి 8 గంటల వరకు వైద్యం చేయబడును పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కంటి జబ్బు ప్రజలకు అనుకూలంగా ఏర్పాటు చేయడమైనది అన్నారు. మా ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరాలు నిర్వహించబడును ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ డాక్టర్ నిఖిత కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌష్ పీరా, ఆర్మీ షఫీ, రాధాకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పెన్షన్ భవనంలో మోక్ష గుండం విశేశ్వరయ్య, డొక్కా సీతమ్మ జయంతి కార్యక్రమం




**గుత్తి -సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో మో క్ష గుండం విశేశ్వరయ్య 165వ జ యంతి,డొక్కా సీతమ్మ 185వ జ యంతి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్,కోశాధికారి జె న్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు.ముందుగా వి శేశ్వరయ్య,డొక్కా సీతమ్మ చిత్ర ప టాలకు కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,సెక్రెటరీ రామ్ మోహన్ పూల మాల వేసి నివాళులర్పించారు.జా యింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రె డ్డి మాట్లాడుతూ ఈయన కర్ణాటక కు చెందిన మోక్ష గుండం విశేశ్వర య్య.భారత దేశపు ప్రముఖ ఇంజ నీర్,పండితుడు,రాజా నీతిజ్ఞుడు.వీ రు ఇంజినీరింగ్ పూర్తి చేసిన తరు వాత దక్కన్ ప్రాంతంలో చక్కటి నీ టి పారుదల వ్యవస్థను రూపొందిం చడంలో నిమగ్నమయ్యారు.డొక్కా సీతమ్మ తూర్పుగోదావరి,పశ్చిమగో దావరి జిల్లాలో నిత్య అన్నదాత గా ను,అన్న పూర్ణ గాను ప్రసిద్ధ చెందిన వ్యక్తి డొక్కా సీతమ్మ.ఈమె డెల్టా గ న్నవరం ప్రాంతంలో ప్రవేశించి తర చు వచ్చు వరదలు కారణంగా పలు ఇబ్బందులుకు గురి అయ్యే ప్రాంతం లో నిత్య అన్న దానం జరిపారు.అ న్నమో రామచంద్ర అన్నకి ఆకలి తీర్చిన మహా ఇల్లాలు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబా కర్,కోశాధికారి జెన్నే కుల్లాయిబా బు,సెక్రెటరీ రామ్ మోహన్,వైస్ ప్రె సిడెంట్ షైక్షా వళి,లక్ష్మి నారాయణ రెడ్డి,నారాయణ శెట్టి,నారాయణ రె డ్డి,వేణు గోపాల్,ఓబులేసు తదితరు లు పాల్గొన్నారు.

## అనంతపురం నగరానికి విచ్చేసిన పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్...!

- మంత్రి టీజీ భరత్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
-టీడీపీ నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొన్న దగ్గుపాటి
- సమన్వయ సమావేశానికి హాజరైన ఎంపీ, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** పరిశ్రమల శాఖ, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టీజీ భరత్ అనంతపురం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో పార్టీ కార్యక్రమాలు, సమన్వయం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, జేసీ అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన... బెస్త, మత్స్యకార సంఘాల నాయకులు...!

- ట్రిల్లిస్ స్కూల్ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలిని వినతి!



**అనంతపురం – కలెక్టరేట్ సూర్య వాస్తవం :** అనంతపురంలోని ట్రిల్లిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బెస్త, మత్స్యకార సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. బాధ్యులుగా తేలిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనలో బెస్త కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.బాధిత కుటుంబ సభ్యుల వాదనలు, ఘటనకు సంబంధించిన పరిస్థితులను పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం, మత్స్యకార సంక్షేమ సమితికి చెందిన రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, క్యాడర్ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన అర్బన్ సీఐ దేవానంద్

నిర్వాహకులకు కీలక సూచనలు





**రాయదుర్గం– సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న నేపథ్యంలో.. అర్బన్ సీఐ దేవానంద్ మంగళవారం సాయంత్రం పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మూడో రోజు, ఐదో రోజు జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలు నిర్వహిస్తే ఉపేక్షించబోమని సీఐ దేవానంద్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని నిర్వాహకులకు స్పష్టం చేశారు. డీజేలకు బదులుగా సాంస్కృతిక కార్యక్రమాలు, కళాప్రదర్శనలు నిర్వహించుకోవాలని సీఐ సూచించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు సజావుగా జరిగేలా మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ దేవానంద్ తెలిపారు.

# అనంతపురానికి... రూ.107.71 కోట్ల అభివృద్ధి నిధులు...!

- రూ.37.39 కోట్లతో వాటర్ సప్లై ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్
- రూ.70.32 కోట్లతో సీవరేజ్, సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు

అమృత్ 2.0 పనులు ప్రారంభించిన మంత్రి టీజీ భరత్, ఎంపీ అంబికా ఎమ్మెల్యే దగ్గుపాటి,
ఆరు నెలల్లో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలో తాగునీరు, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రూ.107.71 కోట్ల విలువైన కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టనున్న రెండు భారీ ప్రాజెక్టులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ రమాదేవి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.నగరంలోని పాతూరులో లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంక్ కాంపౌండ్‌లో పనుల ప్రారంభోత్సవం నిర్వహించారు. రూ.37.39 కోట్లతో చేపట్టే వాటర్ సప్లై ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్‌లో భాగంగా 5.47 కిలోమీటర్ల గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్, 12.27 కిలోమీటర్ల కొత్త డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఆరు ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మించి 5,200 కిలోలీటర్ల అదనపు నీటి నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు.మారుతినగర్, సంగమేశ్ నగర్, ఆదర్శనగర్, గాంధీపార్క్, జనశక్తినగర్ తదితర ప్రాంతాల్లో కొత్త నీటి ట్యాంకులను నిర్మించనున్నారు. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచే అవకాశం ఉంటుంది.మరోవైపు రూ.70.32 కోట్లతో సీవరేజ్, సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రోజుకు 25 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. మురుగునీటి తరలింపునకు 5.47 కిలోమీటర్ల సీవర్ ట్రంక్ మెయిన్‌తో పాటు 250 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న కృషిని అభినందించారు. అమృత్ 2.0 ద్వారా నగరానికి భారీ ప్రాజెక్టులు రావడం అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తాగునీరు, మురుగునీటి సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రూ.107 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగరాన్ని రాష్ట్రంలోనే నంబర్-1గా నిలిపేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం నగరంలోని సుమారు 40 వేల ఇళ్లకు ఇంటింటికీ నీరు అందుతోందని, మిగిలిన ఇళ్లకు కూడా నీరు అందించడమే ఈ ప్రాజెక్టుల లక్ష్యమని తెలిపారు. ప్రాజెక్టులను ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నగరంలో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడతాయని తెలిపారు.అమృత్ 2.0 కింద దేశవ్యాప్తంగా నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ వంటి పట్టణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర పథకం ద్వారా మద్దతు లభిస్తోంది.



- పోలీసుల నిఘా ఎక్కడ...?
- బస్టాండ్ నుంచి గుత్తి రోడ్డు వరకు రాత్రివేళ అనుమానాస్పద కార్యకలాపాలపై ఆరోపణలు
- స్థానికుల్లో ఆందోళన..!

# అర్ధరాత్రి అసాంఘిక కార్యకలాపాలపై అడ్డుకట్ట పడేనా....?

**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** నగరంలోని బస్టాండ్, గుత్తి రోడ్డు, రాజహంస అపార్ట్‌మెంట్ పరిసరాలు, రామచంద్ర నగర్, జర్నలిస్ట్ కాలనీ, రెవెన్యూ కాలనీ, ఎర్రనేల కొట్టాలు తదితర ప్రాంతాల్లో రాత్రివేళ అనుమానాస్పద కార్యకలాపాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు కొందరు వ్యక్తులు ప్రయాణికులు, వాహనదారులను సంప్రదించడం, వేధింపులు, దొంగతనాలు తదితర ఘటనలకు సంబంధించిన ఆరోపణలు వినిపిస్తున్నాయని వారు చెబుతున్నారు.రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్, నిఘా మరింత పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్, జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ ప్రాంతాలకు సమీపంలో పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, హాస్టళ్లు, విద్యాసంస్థలు ఉండటంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చి చదువుకునే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు. కౌమార దశలో ఉన్న విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాల ప్రభావానికి గురికాకుండా పోలీసులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు, సెక్స్ వర్కర్లుగా చెప్పబడుతున్న వ్యక్తులు రాత్రివేళ బహిరంగంగా ప్రయాణికులను సంప్రదిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఒక వర్గం మొత్తాన్ని నేర కార్యకలాపాలతో ముడిపెట్టడం సరికాదని, చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై వారి నేపథ్యంతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు.అదే సమయంలో మానవ అక్రమ రవాణా, బలవంతపు వ్యభిచారం, మైనర్లను నేర కార్యకలాపాల్లోకి లాగడం వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని



కోరుతున్నారు. మైనర్లు లేదా విద్యార్థులు ప్రమాదంలో ఉన్నట్లు సమాచారం అందితే వారి రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు.సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో వాటి పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, రాత్రివేళ పోలీసు పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్ ద్వారా జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై కూడా సైబర్ విభాగం ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేయాలని సూచిస్తున్నారు.ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని నిర్వాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధులు డా. ముచ్చుకోట సురేష్‌బాబు, ప్రొ. గంగంపల్లి వెంకటశివారెడ్డి, బాయినేని నాగేంద్ర ప్రసాద్, డా. ఉద్దండం చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రజల భద్రత, విద్యార్థుల రక్షణను దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు.రాత్రివేళ పోలీసు పెట్రోలింగ్ పెంపు, సీసీ కెమెరాల సమర్థ వినియోగం, విద్యార్థుల భద్రత, మానవ అక్రమ రవాణాపై నిఘా, బాధితుల రక్షణకు సమగ్ర కార్యాచరణ అవసరమని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవక్ సంఘ్ సేవకులు

**పామిడి –సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోని టీచర్స్ కాలనీ నందు శ్రీ సత్యదేవ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు వినాయక మండపాన్ని సందర్శించారు.మండపానికి చేరుకున్న ఆర్‌ఎస్‌ఎస్ సేవకులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రొద్దుటూరు వారి శ్రీ శ్రీధర్ జువెలర్స్ యాజమాన్యం వితరణ చేసిన ఈ వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పూజా కార్యక్రమంలో పత్రా శ్రీనివాసులు,రాజశేఖర్ గౌడ్,జోజోడే కుమార్, చౌహాన్ అంజి నాయక్, ప్రొద్దుటూరు వారి శ్రీధర్,పవన్,తలారి తులసి రామ్ తదితరులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు శ్రీ సత్యదేవ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే డా.ఎన్.విజయశ్రీ,మాజీ ఎంపీ ఎన్.సుబ్రహ్మణ్యం



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొని శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు మంగళవారం తిరుపతికి విచ్చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఎస్వీ అగ్రికల్చరల్ యూనివర్సిటీ హెలిపాడ్ వద్ద ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సకుటుంబ సమేతంగా తిరుపతికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది.

## నెల్లూరు జిల్లా జైలులో ములాఖత్



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:**నెల్లూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డితో కూటమి ప్రభుత్వ హయాంలో అక్రమ కేసుల కారణంగా నిర్బంధంలో ఉన్న మాజీ ఎన్.డీ.సీ.సీ.బీ చైర్మన్,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య లు మంగళవారం మూలాఖత్ అయ్యారు.ఈ సందర్భంగా వారు సత్యనారాయణ రెడ్డి ఆరోగ్య పరిస్థితి,జైలులో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు పార్టీ నాయకత్వం, కార్యకర్తలు అండగా ఉంటారని, ఎటువంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై,పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.ప్రజల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

## దర్గా రోడ్డు వినాయక మండపంలో పూజలు చేసిన ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:**వినాయక చవితి పండుగ సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు,టిడిపి నేత,ఎస్.జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ వినాయక మండపంలో మంగళవారం జనసేన పార్టీ నేత, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు స్వామి వారికి పూజలు చేసి ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ను ఆశీర్వదించి,తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## దర్గా రోడ్డు వినాయక మండపంలో పూజలు చేసిన నాయుడుపేట ఎస్ఐ శివశంకర్ రావు



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** వినాయక చవితి పండుగ సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు,టిడిపి నేత,ఎస్.జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ వినాయక మండపంలో సోమవారం రాత్రి నాయుడుపేట పట్టణ ఎస్సై ఎం శివశంకరరావు పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు స్వామి వారికి పూజలు చేసి ఎస్సై శివశంకర్ రావు ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ ఎస్సై శివశంకర్ రావు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం విద్యార్థులు భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

- "మంత్రి సత్య కుమార్"



దొరవారిసత్రం- సూర్య వాస్తవం: ధర్మవరం విద్యార్థులు భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఆయన మంగళవారం ధర్మవరంలో ప్రతిష్టాత్మక ఎన్ బి ఏ అక్రిడిటేషన్ సాధించిన ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులతో వారి భవిష్యత్ లక్ష్యాలు,కెరీర్ అవకాశాలు,నైపుణ్యాభివృద్ధిపై మాట్లాడారు. స్పష్టమైన లక్ష్యం, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలతో ఉద్యోగాలు పొందేవారిగా మాత్రమే కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు.కళాశాలలో సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని,ఆధునిక సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధితో ధర్మవరం విద్యార్థులు భవిష్యత్‌లో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# చిగురుపాడులో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:**నాయుడుపేట మండలంలోని చిగురుపాడు గ్రామ పంచాయతీలో బాలజ్యోతి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ(బి ఆర్ డి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్,జనరల్ స్టోర్‌ను మంగళవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ ప్రారంభించారు. అనంతరం బి ఆర్ డి ఎస్ పరిధిలోని 7 గ్రామాలకు చెందిన సుమారు 70 మంది గిరిజన సంఘ నాయకులతో ఎమ్మెల్యే ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ స్పందిస్తూ,గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత





అధికారుల దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అర్హత పత్రాలు,మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందేలా మన కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.అర్హులైన ఏ ఒక్క కుటుంబం ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె.అశోక్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెటి రమణయ్య,కాపులూరు చక్రపాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నూతన కమిటీల ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియ

**పామిడి - సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాఠశాలల్లో అభివృద్ధి కమిటీలు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత అన్ని పాఠశాలల్లో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్ణీత తేదీలు, సమయాల్లో నిర్వహించనున్నారని పామిడి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

15.09.2026 (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, అధ్యక్షులు ఉపాధ్యక్షులుఎన్నికల నిర్వహణకు జారీ చేస్తారు. 18.09.2026 (శుక్రవారం) మధ్యాహ్నం 2:00 గంటలకు ఎన్నికల కోసం ఓటర్ల జాబితాను పాఠశాల నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు. 25.09.2026 (శుక్రవారం) ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తారు. మధ్యాహ్నం 3:00 నుంచి 4:00 గంటల వరకు తుది ఓటర్ల జాబితాను ఖరారు చేసి నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు. 29.09.



2026 (మంగళవారం) ఎన్నికల రోజు ఉదయం 7:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు: స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ఎన్నికలు నిర్వహించి, కమిటీ ఖరారు చేస్తారు.మధ్యాహ్నం 1:30 గంటలకు: ఎన్నికైన కమిటీ సభ్యులు ద్వారా ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ఎస్ఎంసి సభ్యులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్ పర్సన్‌లతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3:00 నుంచి 3:30 గంటల వరకు: నూతనంగా ఏర్పడిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ తొలి సమావేశం నిర్వహిస్తారు.

జిల్లా విద్యాశాఖ అధికారులు అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్లు మరియు సంబంధిత అధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియను నిర్దేశిత మార్గ దర్శకాలు, షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఆలోచించారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, తల్లి దండ్రులు- -ఉపాధ్యాయులు- -సమాజం భాగ స్వామ్యాన్ని బలోపేతం చేయడంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల పాత్ర కీలకమైనదని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు.

# ఘనంగా... విశ్వేశ్వరయ్య విగ్రహావిష్కరణ...!

- ఇంజినీర్లకు మోక్షగుండం జీవితం ఆదర్శం
- విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ఎస్ఈ చిన్నసుబ్బరాయుడు
- అభినందనలు తెలిపిన ఈఎన్సీ బాలు నాయక్

**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** సాంకేతిక రంగంలో అద్భుతాలు సృష్టించి భారతరత్నగా ఖ్యాతి గడించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ప్రతి ఇంజినీర్‌కు ఆదర్శమని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఈఎన్సీ బి.బాలు నాయక్ అన్నారు. విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని అనంతపురంలోని పంచాయతీరాజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని మంగళవారం ఈఎన్సీ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



విశ్వేశ్వరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఇంజినీర్లు దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మెరుగైన దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుత ఇంజినీర్లతో పాటు భావి ఇంజినీర్లు కూడా ఆయన బాటలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం పంచాయతీ రాజ్ సర్కిల్ కార్యాలయ ఆధునికీకరణ పనులను ఈఎన్సీ ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మని అన్నారు. ఇందుకు చొరవ చూపిన సూపరిం టెండెంట్ ఇంజినీర్ వై.చిన్నసుబ్బ రాయుడును అభినందించారు. కార్యాలయ ఆధుని కీకరణతో పాటు ఇంజినీర్ల ఆరాధ్యుడైన విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆయన జయంతి నాటికి ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజినీర్లు భాగ్యరాజ్, ప్రభాకర్‌రెడ్డి, పీఆర్ఐ, పీఐయూ, క్వాలిటీ కంట్రోల్ ఈఈలు రాజన్న, నాగిరెడ్డి, శంకరయ్య, భాస్కర్, డీఈఈలు కె.లక్ష్మీ నారాయణ తదితరులు, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఇంజినీర్లు, ఎస్ఈ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆనంద్ దేవరకొండతో రిలేషన్ లో ఉందనే వార్తలపై వైష్ణవి చైతన్య క్లారిటీ

టాలీవుడ్ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్యలు రిలేషన్ లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బ్లాక్‌బస్టర్ చిత్రం 'బేబి'తో పాటు 'ఎపిక్'లో కలిసి నటించిన ఈ జోడీ రీల్ లైఫ్ కెమిస్ట్రీ చూసి, వీరిద్దరూ రియల్ లైఫ్ లోనూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.ఈ డేటింగ్ రూమర్లపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన వైష్ణవి చైతన్య, తమ మధ్య ఎలాంటి రొమాంటిక్ రిలేషన్‌షిప్ లేదని తేల్చి చెప్పింది. తామిద్దరం మంచి కో-స్టార్స్ మాత్రమే కాకుండా ఆత్మీయ స్నేహితులమని తెలిపింది. ఇదే సమయంలో ఆనంద్ దేవరకొండ పెళ్లి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో వివాహం చేసుకుంటానని చెప్పాడు. అయితే తనకు మాత్రం ఇప్పట్లో వివాహం ఆలోచన లేదని, కేవలం సినిమాలపైనే దృష్టి సారిస్తానని వైష్ణవి స్పష్టం చేసింది.

## 'డేవిడ్ రెడ్డి'లో ఫస్ట్‌లుక్ రిలీజ్



పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి'లో ప్రముఖ నటి రమ్యకృష్ణ శక్తివంతమైన కమలారెడ్డి పాత్రలో కనిపించనున్నారు. 'బాహుబలి'లోని శివగామి తరహాలో ఈ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని చిత్రబృందం తెలిపింది. రమ్యకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. మంచు మనోజ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మరియా రియాబోషాప్కా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సముద్రఖని, అభయ్ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'మకుటం'(అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!




తమిళ .. తెలుగు భాషల్లో మాస్ యాక్షన్ హీరోగా విశాల్ కి మంచి క్రేజ్ ఉంది. తమిళంతో పాటు తెలుగులోను ఆయన సినిమాలు తప్పకుండా రిలీజ్ అవుతూ ఉంటాయి. అలా ఆయన నుంచి రీసెంటుగా వచ్చిన సినిమానే 'మకుటం'. సూపర్ గుడ్ ఫిలిమ్స్ వారు నిర్మించిన ఈ సినిమాకి విశాల్ దర్శకత్వం వహించడం విశేషం. ఆగస్టు 14వ తేదీన విడుదలైన ఈ సినిమా, 'అమెజాన్ ప్రైమ్'లో ప్రత్యక్షమైంది. తమిళంతో పాటు తెలుగు .. మలయాళ .. కన్నడ భాషల్లో ఈ నెల 11వ తేదీ నుంచి అందుబాటులో ఉంది.'కృపాకరం' (విశాల్) ఒక చిన్నపాటి జాబ్ చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంటాడు. భార్య 'జమున' (దుషారా విజయన్) ఇద్దరు పిల్లలు .. ఇదే అతని కుటుంబం. ఎవరితో ఎలాటి గొడవలు లేకుండా చాలా ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటాడు. ఇంట్లో వాళ్లు ఒత్తిడి చేస్తుండటంతో, సెకండ్స్ లో ఒక కారు తీసుకుంటాడు. భార్య బిడ్డలను తీసుకుని సరదాగా ఒక ట్రిప్‌కి వెళతాడు. ఆ సమయంలోనే వాళ్లు మాఫియా ముఠాకి చెందిన 'నాగ' (అజయ్) అనుచరుల కంటపడతారు. 'నాగ'కి మాఫియా నాయకుడైన 'లింగా'తో గొడవలు ఉంటాయి. నాగతో పాటు 'మార్టిన్' .. 'లాలా' ఇద్దరూ కూడా 'లింగా'పై పగతీర్చుకునే సమయం కోసం వెయిట్ చేస్తుంటారు. అలాంటి సమయంలోనే, 'లింగా' కొడుకు కృపాకరం ఫ్యామిలీని నాగ అనుచరులు చూస్తారు. అతనిని 'లింగా' అనుకుని ఒక్కసారిగా దాడి చేస్తారు. కృపాకరం ఆ షాక్ నుంచి తేరుకునేలోగా అతని భార్యను .. కూతురును ఆ గ్యాంగ్ చంపేస్తుంది. జరిగిన సంఘటనకి కారకుడు తన తండ్రి అని తెలిసి కృపాకరం కోపంతో రగిలిపోతాడు. కృపాకరం తన తండ్రికి దూరంగా ఎందుకు ఉండవలసి వస్తుంది? తండ్రి కారణంగా తాను ఫ్యామిలీని కోల్పోవడం పట్ల కృపాకరం ఎలా స్పదిస్తాడు? తన కారణంగా తన కొడుకు బాధపడటంతో లింగా ఏం చేస్తాడు? ఆయనను మాఫియా వైపు నడిపించిన పరిస్థితులు ఎలాంటివి? అసలు లింగాతో నాగ - మార్టిన్ - లాలాకి ఉన్న గొడవేంటి? తన భార్యాబిడ్డల మరణానికి కారకులైన గ్యాంగ్ పై కృపాకరం ఎలా రివేంజ్ తీర్చుకుంటాడు? అనేది కథ.మాస్ యాక్షన్ హీరోగా విశాల్ కి మంచి క్రేజ్ ఉంది. ఈ తరహా సినిమాలు ఇంతకుముందు ఆయన చాలా చేశాడు. అలాంటి విశాల్ అదే జోనర్లోని ఒక సినిమాకి దర్శకత్వం వహించాడు అనగానే అభిమానులు గట్టిగానే ఆశలు పెట్టుకున్నారు. విడుదలకి ముందే అంచనాలు పెట్టుకున్నారు. ఈ సినిమాలో తండ్రీ కొడుకులుగా ఆయన ద్విపాత్రాభినయం చేయడం మరో విశేషంగా చెప్పుకున్నారు. అలాంటి ఈ సినిమా, థియేటర్ల వైపు నుంచి హిట్ టాక్‌ను తెచ్చుకోలేకపోయింది. కృపాకరం భార్య పిల్లలు .. చాలీచాలని జీతం .. కారు కొనాలనే ఆశ .. కొనడంలో ఎదురయ్యే అవమానాలు .. కొన్న తరువాత ఎదురయ్యే ఇబ్బందులతో ఫస్టాఫ్ నడుస్తుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ వరకూ కొడుకు పాత్రతో నడవగా, ఆ తరువాత తండ్రి పాత్రగా 'లింగా' తెరపైకి వస్తుంది. అప్పటి నుంచి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ గా లింగా కథ ఎక్కువగా కొనసాగుతుంది. కారు కొనడానికి పడేపాట్లతో ఫస్టాఫ్ ను సాగదీస్తూ వెళ్లిన విశాల్, సెకండాఫ్ లో అంజలిని లవ్ లోకి దింపడానికి చేసే ప్రయత్నాలతో ఎక్కువ సమయాన్ని వృథా చేశాడు. సెకండాఫ్ లో 'లింగా' పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. అయితే ఆయన పాత్రలోని పవర్ ను చూపించకుండా, మాఫియా డాన్ కావడానికి ముందు .. అంజలిని ముగ్గులోకి దింపే సన్నివేశాలతోనే కాలక్షేపం చేయడం ప్రేక్షకులను నిరాశకు గురిచేస్తుంది. మాఫియా డాన్ గా ఎదిగిన తరువాత 'లింగా' పాత్ర గురించి పక్కనున్నవాళ్లు గొప్పలు చెప్పడమే తప్ప, అతగాడు చేసేది ఏమీ ఉండదు. తన గురించి చెబుతూ ఉంటే ఎంజాయ్ చేస్తూ స్టైల్ గా ఒకలుక్ విసరడం తప్ప. ఈ సినిమా ఫస్టాఫ్ విషయానికొస్తే, కృపాకర్ తానెవరన్నది బయట ప్రపంచానికి తెలియకుండా సింపుల్ లైఫ్ స్టైల్ ను కొనసాగిస్తూ ఉంటాడు. సెకండాఫ్ దగ్గరికి వచ్చేసరికి లింగా పాత్ర ప్రధానంగా, సముద్రం .. జాలరులు .. పోర్టుపై పెత్తనం .. అప్పటికే డాన్ గా ఉన్నవాళ్లు లింగాను ఆదరించడం .. షిప్పుల్లో అక్రమ రవాణా .. పోర్టు నుంచి సరుకును విడిపించడం వంటి సన్నివేశాలతో సాగుతుంది. కొన్ని వందల సినిమాలలో ఆడియన్స్ చూసి చూసి విసుగెత్తిపోయిన సన్నివేశాలు ఇవి. ఏ మాత్రం అటు ఇటు కాకుండా అదే ట్రాక్ లో నడుస్తాయి. ఈ కథ 1965లో మొదలై 2025 వరకూ నడుస్తుంది. 'లింగా' పాత్ర 1980లలో నడుస్తుంది. ఆ కాలం నాటి కాస్ట్యూమ్స్ తో విశాల్ బాగానే ఇబ్బంది పెడతాడు. నిజానికి ఆయన ఆ పాత్రలో సరిగ్గా సెట్ కాలేదు కూడా. ఇక 2025 కాలానికి చెందిన పాత్రలో విశాల్ యాక్టింగ్ మామూలే. దుషారా విజయన్ మంచి ఆర్టిస్ట్. కానీ యాక్టింగ్ చేసే అవకాశం ఆమెకి దక్కలేదు. ఉన్నంతసేపు అంజలి బాగానే సందడి చేసింది. రిచర్డ్ ఫొటోగ్రఫీ ఫరవాలేదు. జీవీ ప్రకాశ్ కుమార్ నేపథ్య సంగీతం కాస్త గందరగోళంగానే సాగింది. శ్రీకాంత్ ఎడిటింగ్ వైపు నుంచి చూసుకుంటే, 3 గంటల నిడివిలో ట్రిమ్ చేయవలసిన సీన్స్ కొన్ని కనిపిస్తాయి.మాస్ యాక్షన్ హీరోగా విశాల్ కి మంచి అనుభవం ఉంది. అయితే దర్శకుడిగా ఆయన రొటీన్ కథను రొటీన్ గా చెబుతూ వచ్చాడు. అందువల్లనే గతంలో వచ్చిన సినిమాలలో ఇప్పటి విశాల్ ను చూస్తున్నట్టుగా అనిపిస్తుంది. 'మకుటం' సంగతి అలా ఉంచితే, సాగతీత సన్నివేశాలతో కూడిన ఈ సినిమా, ప్రేక్షకుల సహనానికి పెద్ద పరీక్ష పెడుతుంది.



# బౌలింగ్‌లో నితీశ్, బ్యాటింగ్‌లో సంజూ..

## రెండో టీ20లోనూ ఆఫ్ఘన్ ఓటమి... భారత్‌కు మరో సిరీస్!



ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను భారత జట్టు మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మంగళవారం జరిగిన రెండో టీ20లో సమష్టి ప్రదర్శనతో అదరగొట్టిన టీమిండియా, 7 వికెట్ల తేడాతో ఆఫ్ఘన్‌పై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. తొలుత బౌలింగ్‌లో యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, ఆపై బ్యాటింగ్‌లో ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ విధ్వంసంతో భారత్ విజయాన్ని సునాయాసం చేశారు.160 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. ముఖ్యంగా సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 22 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు చేసి అఫ్గాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి అభిషేక్ శర్మ (19 బంతుల్లో 39) తోడవడంతో పవర్‌ప్లేలోనే మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 6.2 ఓవర్లలోనే 88 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేశారు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (38 నాటౌట్) నిలకడగా ఆడి లాంఛనాన్ని పూర్తి చేయడంతో, భారత్ 14.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఆఫ్ఘన్ బౌలర్లలో స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక్కడే 3 వికెట్లు పడగొట్టి కాస్త ఫర్వాలేదనిపించాడు. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ (37), చివర్లో రషీద్ ఖాన్ (28) రాణించడంతో ఆఫ్ఘన్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. భారత బౌలర్లలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి 3 వికెట్లతో అద్భుతంగా రాణించాడు. అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు తీయగా, బుమ్రా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ తలో వికెట్ దక్కించుకున్నారు. సిరీస్ ఇప్పటికే కైవసం కావడంతో నామమాత్రమైన చివరి మ్యాచ్‌లోనూ గెలిచి క్లీన్‌స్వీప్‌పై టీమిండియా కన్నేసింది. ఈ సిరీస్ లో మూడో టీ20 ఎల్లుండి (సెప్టెంబరు 17) ఇదే మైదానంలో జరగనుంది.



## సచిన్ టెండూల్కర్ ప్రపంచ రికార్డును బ్రేక్ చేసిన జింబాబ్వే ఆటగాడు

జింబాబ్వే వెటరన్ వికెట్ కీపర్ బ్యాటర్ బ్రెండన్ టేలర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న సుదీర్ఘ వన్డే కెరీర్ రికార్డును టేలర్ బద్దలు కొట్టాడు. నేడు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా ఈ ఘనత సాధించాడు. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో తన పునరాగమనాన్ని చిరస్మరణీయం చేసుకున్నాడు.2004లో వన్డే అరంగేట్రం చేసిన బ్రెండన్ టేలర్, తన కెరీర్‌ను 22 ఏళ్ల 146 రోజులకు విస్తరించాడు. దీంతో ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలం వన్డేలు ఆడిన ఆటగాడిగా కొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (22 ఏళ్ల 91 రోజులు) పేరిట ఉండేది. టేలర్ కెరీర్ ఎన్నో ఎత్తుపల్లాలతో నిండి ఉంది. జింబాబ్వే తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా (6,704) కొనసాగుతున్న టేలర్, 2015 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఇంగ్లండ్‌లో కోల్‌పాక్ ఒప్పందంపై ఆడాడు. రెండేళ్ల తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి తిరిగి వచ్చినా, 2021లో మరోసారి రిటైర్మెంట్ ప్రకటించాడు.ఆ తర్వాత 2019లో కొందరు బుకీలు తనకు కొకైన్ ఇచ్చి బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించారని, ఆ విషయాన్ని ఐసీసీకి చెప్పడంలో ఆలస్యం చేసినందుకు మూడున్నరేళ్ల నిషేధానికి గురయ్యానని వెల్లడించి సంచలనం సృష్టించాడు.ఈ నిషేధం తర్వాత కోచింగ్‌పై దృష్టి పెట్టాలనుకున్న టేలర్‌ను జింబాబ్వే క్రికెట్ ఎండీ గివ్‌మోర్ మకోనీ ఒప్పించాడు. 2027 ప్రపంచకప్‌ను లక్ష్యంగా చేసుకుని తిరిగి జట్టులోకి రావాలని ప్రోత్సహించాడు. అతని మాటలతో స్ఫూర్తి పొందిన టేలర్, గతేడాది తిరిగి జాతీయ జట్టులోకి వచ్చి ఇప్పుడు సచిన్ రికార్డును బద్దలు కొట్టి తన పేరును క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.

## పేద కుటుంబం నుంచి పీహెచ్‌డీ వరకు.. శభాష్‌పురం చదువుల ఆణిముత్యం రంగస్వామి...!

**- వెల్స్ యూనివర్సిటీ, చెన్నైలో డాక్టరేట్ ప్రదానం - పేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యలో అరుదైన ఘనత- పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ తలారి పెద్దయ్య ప్రశంసలు**





**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** తుగ్గలి మండలం శభాష్‌పురం గ్రామానికి చెందిన మాదిగ మద్దన్న కుమారుడు రంగస్వామి ఉన్నత విద్యలో అరుదైన ఘనత సాధించారు. చెన్నైలోని వెల్స్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, పట్టుదలతో ముందుకు సాగిన రంగస్వామి ఈ స్థాయికి చేరుకోవడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శభాష్‌పురం గ్రామంలో చదువుల ఆణిముత్యంగా పేరు తెచ్చుకున్న రంగస్వామి.. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు. కష్టాలను అధిగమించి ఉన్నత విద్యలో డాక్టరేట్ సాధించడం అభినందనీయమని పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ తలారి పెద్దయ్య ప్రశంసించారు. రంగస్వామి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎంపీ గారు మీరైనా ఎగువపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించండి



**గార్లదిన్నె- సూర్య వాస్తవం :** గార్లదిన్నె మండలంలో కల్లూరు పంచాయతీలోని ఎగువపల్లి గ్రామంలో నెలకొన్న రోడ్డు సమస్యను మీరైనా పరిష్కరించాలనితెలపడానికి ఆగ్రామప్రజలు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలను ఎంపీకి విన్నవించుకున్నారు. జాతీయ రహదారి ఆరు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా అంబేద్కర్ సర్కిల్లో ఎగువపల్లి గ్రామానికి ప్రజలు వెళ్లడానికి అందర్ పాస్ ఏర్పాటు చేయాలని, కల్లూరు అగ్రహారంలో ఉన్న సీతారామ దేవాలయంలో కమ్యూనిటీ హాలు,అదనపుగదులు నిర్మించాలని విన్నపించుకున్నాము. ఈసమస్యలను ఎంతో ఓర్పుతో విన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రెండు సమస్యలను సానుకూలముగా విన్న ఆయన తనవంతు సహాయ సహకారాలు చేస్తానని ఎగువపల్లి గ్రామప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీ పట్ల ఎగుపల్లి గ్రామ ప్రజలు అభివందనములు వ్యక్తం చేస్తూ, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల నల్లపరెడ్డి, పిల్లలగంగాధర,ఏకే నరసింహులు,టైలర్ నరసింహులు,పిల్లల నాగార్జున,జగ్గాలశివ, పూజారి మాధవ(సింహ),పిల్లల రామకృష్ణ,ఎంపీపీరవి,బంకు గోపాల్, ఆది, ఎల్ఐసి, పరమేశ్వరరెడ్డి, చిన్నబుజ్జి, ఎగువపల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సు...!

**- వినియోగదారుల హక్కుల పరిరక్షణకు మరింత విస్తృతంగా కృషి**
**- దేశంలోనే క్యాప్కోను అగ్రగామిగా నిలుపుతాం - క్యాప్కో చైర్మన్ జి.సురేష్ కుమార్‌కు ఘన సత్కారం**

**అనంతపురం - సూర్య వాస్తవం :** వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ప్రజల్లో వినియోగదారుల చైతన్యం పెంపొందించడంలో గత 35 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్యను దేశంలోనే అగ్రగామి వినియోగదారుల సమాఖ్యగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్ తెలిపారు. పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా వినియోగ దారుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వినియోగదారులకు తమ హక్కులు, బాధ్యతలు, నాణ్యతా ప్రమాణాలు, ఆహార భద్రత, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వినియోగదారుల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబుకు, శ్రీ సత్యసాయి జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సాయి ఆరామం సమావేశ మందిరం నిర్వాహకులు తోట్ల గంగాధర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, అతిథులను ఘనంగా సత్కరించారు. వారికి ధ్రువపత్రాలను అందజేశారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ జాతీయ సదస్సులో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల చట్టాల అమలు, క్షేత్రస్థాయిలో వినియోగదారుల సంఘాల పాత్ర తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.ఎస్.ఎన్. మూర్తి, గౌరవ చైర్మన్ లు నాగేశ్వరరావు, గౌరీశంకర్, ఉపాధ్యక్షులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## సీఐ జయన్నను సస్పెండ్ చేయాలి..!

**- జర్నలిస్టుల పట్ల దురుసు ప్రవర్తనను ఖండించిన ప్రజా సంఘాలు**
**- మీడియా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్**
**- అంబేద్కర్ సర్కిల్ నుంచి భారీ ర్యాలీ.. నాలుగు స్తంభాల మండపం వద్ద ధర్నా**
**- ఆర్డీఓ ఓబులేసుకు వినతిపత్రం అందజేత**




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్బన్ సీఐ జయన్నపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్, లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు జయరాముడు, జర్నలిస్టు జేఏసీ నాయకులు ఎం.సాల్ రంగడు డిమాండ్ చేశారు. మంగళవారం జర్నలిస్టు జేఏసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల మండపం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విశాలాంధ్ర విలేఖరి ఎం.నాగరాజు ఈ నెల 11న వార్తా సేకరణ కోసం పోలీస్ స్టేషన్ ఆవరణలోకి వెళ్లిన సమయంలో సీఐ జయన్న దురుసుగా ప్రవర్తించడంతో పాటు మెడ పట్టుకుని బయటకు పంపించారని ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.సమాజంలో జరిగే మంచి, చెడులను ప్రజలకు పత్రికల ద్వారా తెలియజేయడమే జర్నలిస్టుల బాధ్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాల్సి ఉండగా, దురుసుగా ప్రవర్తించడం, అసభ్య పదజాలంతో మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఘటనపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే సీఐ జయన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను, జర్నలిస్టుల హక్కులను పరిరక్షించాలని కోరారు. అనంతరం నాయకులు ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని ఆర్డీఓ ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జేఏసీ నాయకులు ఎం.రంగన్న, ఎం.రాముడు, సురేష్, సుల్తాన్, ఓబులేసు, లక్ష్మీనారాయణ, పక్కీరప్ప, హనుమంతు, మధుబాబు, మధుగౌడ్, మంజునాథ్, షేక్ షావలి, షఫీ, సుధాకర్, నాగేంద్ర, విజయ్, భార్గవ్, ఇమామ్, శివ, గౌస్, శివశంకర్, బద్రీనాథ్, జాఫర్, మనోహర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీ రసూల్, డి.రాజాసాహెబ్, చేత వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి సురేంద్రకుమార్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి రవిచంద్ర, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి హేమంత్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి....!

**- రాష్ట్రంలో 300కుపైగా మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు**
**- ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోయాయి: సీపీఐ కె.రామకృష్ణ**



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఏర్పడిన కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఎండిపోయిన పంట పొలాలను ఆయన సీపీఐ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో అరకొర వర్షాలతో రైతులు సాగు చేసిన పత్తి, వేరుశనగ, కంది, టమోటా, సజ్జ, ఉల్లి తదితర పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 300కు పైగా మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమీక్షలో కరువు అంశంపై చర్చించకపోవడం బాధాకరమన్నారు.
మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంటల సాగు కోసం రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి వివరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### సీఐపై చర్యలు తీసుకోవాలి

ఇదిలా ఉండగా, పత్తికొండ అర్బన్ సీఐ జయన్నను సస్పెండ్ చేయాలని కోరుతూ జర్నలిస్టు జేఏసీ నాయకులు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. విశాలాంధ్ర విలేకరి ఎం. నాగరాజు వార్తా సేకరణ కోసం పోలీస్ స్టేషన్ ఆవరణలోకి వెళ్లగా సీఐ జయన్న దురుసుగా ప్రవర్తించి బయటకు పంపించారని జేఏసీ నాయకులు రామకృష్ణకు వివరించారు. ఈ ఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి... సందర్భంగా అవార్డుల ప్రదానం...!

**-సమర్థవంతమైన సేవలే నిజమైన సంతృప్తికి నిదర్శనం**
**అవార్డులు మన పనితీరుకు గీటురాయి: ఈఎన్‌సీ బాలునాయక్**



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** విధి నిర్వహణలో నీతి, నిజాయతీతో పాటు సమర్థవంతంగా సేవలందించినప్పుడే లభించే గుర్తింపు జీవితంలో సంతృప్తి నిస్తుందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ (ఈఎన్‌సీ) బి. బాలునాయక్ అన్నారు. అనంతపురంలోని పంచాయతీరాజ్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం భారతదేశ ప్రముఖ ఇంజినీరింగ్ నిపుణుడు, రాజనీతిజ్ఞుడు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలునాయక్ ముందుగా విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.అనంతరం విధి నిర్వహణలో సమర్థవంతంగా సేవలందిస్తూ, తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించిన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు అవార్డులు అందజేసి సత్కరించారు. రిటైర్డ్ ఎస్ఈలు భాగ్యరాజ్, ప్రభాకర్‌రెడ్డితో పాటు అనంతపురం పీఆర్ఐ సబ్‌డివిజన్-1 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. లక్ష్మీనారాయణ, చెన్నేకొత్తపల్లి ఏఈ అబ్దుల్ ఖాదర్, ఎస్ఈ కార్యాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ చరణ్ తదితరులు అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా ఈఎన్‌సీ మాట్లాడుతూ అవార్డులు అందుకున్న ఇంజినీర్లు ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ భవిష్యత్తులో కేటాయించే లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ కార్యాలయ సూపరింటెండింగ్ ఇంజినీర్ వై. చిన్నసుబ్బరాయుడు, రెండు జిల్లాల ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు, ఎస్ఈ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట పోలీసు బందోబస్తు...!

**- డీజేలు, అధిక శబ్దాలు, మద్యం సేవించి డ్రైవింగ్‌పై కఠిన నిషేధం**
**- ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలి: ఎస్పీ జగదీష్**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా వ్యాప్తంగా వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ పి. జగదీష్, తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 4,309కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక భద్రతా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. బుధవారం ఒక్కరోజే 3,055 విగ్రహాలు నిమజ్జనానికి తరలనున్న నేపథ్యంలో నిమజ్జన ప్రదేశాలు, ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, చెరువులు, కాలువల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లిం పులుదచేపట్టనున్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ప్రమాదాల నివారణకు బారికేడింగ్, విద్యుత్ దీపాలు, ఇతర భద్రతా ఏర్పాట్లు సంబంధిత శాఖల సమన్వయంతో చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఉత్సవ కమిటీలు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ప్రమాదకరంగా వాహనాలు నడపడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. చిన్నారులు, వృద్ధులు, మహిళల భద్రతపై ఉత్సవ కమిటీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరుల్లోకి ప్రమాదకరంగా వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు. ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీలు పోలీసు శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా విజయవంతం చేయాలని పి. జగదీష్ విజ్ఞప్తి చేశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 .